

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం | 15 | జూలై | 2026 | పేజీలు: 08


# సీఎం సభకు పక్కా ఏర్పాట్లు

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**ప్రోటోకాల్ ప్రకారం ఆయా శాఖల అధికారులు తమ బాధ్యతలు నిర్వర్తించేందుకు దిశా నిర్దేశం**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక ప్రకారం పోలీస్ బందోబస్తు**

**జిల్లా ఎస్పీ డి సునీత రెడ్డి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** కొత్తకోట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు సమష్టిగా పని చేసి విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి సూచించారు. మంగళవారం కొత్తకోటలో సి.యం సెక్యూరిటీ ఎ.ఎస్.ఎల్ కార్యక్రమానికి సి.యం ..మిగతా 2లో



# కూలీలకు పని కల్పించే లక్ష్యం

**పటిష్టవంతంగా వికసిత్ భారత్ జిరాంజి**

**కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ లాల్ చంద్ మా**





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** నల్గొండ జిల్లాలో "వికసిత్ భారత్ జి రామ్ జి" పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం పట్ల కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ లాల్ చంద్ మా జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.మంగళవారం కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే జాయింట్ సెక్రెటరీ లాల్ చంద్ మా, అండర్ సెక్రెటరీ రాజీవ్ రాణా, అసిస్టెంట్ డైరెక్టర్ నీతూలతో కూడిన ముగ్గురు సభ్యుల బృందం నల్గొండ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి "వికసిథ్ భారత్ జిరాంజీ" పథకంగా మారిన తర్వాత పథకం అమలులో ఇబ్బందులు, సాంకేతిక సమస్యలను అధ్యయనం చేసే నిమిత్తం జిల్లాకు వచ్చింది.ముందుగా జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ను ఈ బృందం కలిసి ఉపాధి హామీ పథకం నుండి వికసిత్ భారత్ జీరాంజి పథకంగా మార్పు చెందిన తర్వాత దేశ వ్యాప్తంగా ఆయా జిల్లాలలో పథకం అమలుపై ముఖ్యంగా ప్రత్యేకించి ..మిగతా 2లో

# నిర్ణీత గడువులోగా డిజిటైజేషన్ చేయాలి

**ఓటర్ల ఎన్యుమరేషన్ ఫామ్‌లను సకాలంలో బీఎల్‌ఓలకు అందజేయాలి**

**ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి స్వీకరించి నిర్ణీత గడువులోగా వాటి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని ..మిగతా 2లో

# ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

**చొప్పదండి, అక్షిత న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. చొప్పదండి మండలం రుక్మాపూర్ లో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ల్ణ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..మిగతా 2లో







# భాష విద్యార్థికి సులభంగా అర్థం కావాలి

**నిత్య జీవితంలో ఆ పదాలు వినియోగించేలా సామర్థ్యాలు మెరుగు పడాలి**

**పిల్లలు ఆసక్తితో బడికి వచ్చేలా బోధించాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని విన్న జిల్లా కలెక్టర్**

2

## సీఎం సభకు పక్కా ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి...**

స్పెషల్ సెక్యూరిటీ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డి సునీత రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. కొత్తకోట సంత వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వరకు ఎఎస్.ఎల్ కాన్వాయి నిర్వహించిన అనంతరం పాఠశాలలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యాశాఖపై ఉన్న ప్రత్యేక దృష్టి కారణంగా కేవలం ఒక పాఠశాల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి విచ్చేస్తున్నారని, ఈ ప్రభుత్వ కార్యక్రమానికి అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని అధికారులను కోరారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ హెలిప్యాడ్ ఏర్పాటు, బారికేడింగ్ బాధ్యతలను ఆర్ అండ్ బి అధికారులకు బాధ్యతలు అప్పగించి దిశానిర్దేశం చేశారు. వేదిక, విద్యార్థులను తీసుకురావడం, పద్ధతిగా కూర్చోబెట్టడం జిల్లా విద్యా అధికారికి బాధ్యతలు అప్పగించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, లైవ్ కవరేజీ వంటివి చూసుకోవాలని సమాచార శాఖ అధికారిని ఆదేశించారు. పారిశుధ్యం విషయంలో రాజీ లేకుండా చూసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి మాట్లాడుతూ పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ కంట్రోల్, వేదిక వద్ద ముఖాముఖి కార్యక్రమం సజావుగా జరిగే విధంగా పోలీస్ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కార్యక్రమం ఆసాంతం ప్రశాంతంగా నిర్వహించే విధంగా చూడాలని పోలీస్ అధికారులకు, బాధ్యతలు అప్పగించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, సియం సెక్యూరిటీ ఇంచార్జి శ్రీధర్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు

**మొదటి పేజీ తరువాయి...**

పనులను చిన్న చిన్న భాగాలుగా విభజించి పూర్తిచేయాలని సూచించారు. నిర్మాణ పరిసరాలను కలియ తిరుగుతూ సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాల్ టీజీ ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా డిజిటైజేషన్ చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

కూసుమంచి మండల కేంద్రంలో శివాలయం వీధిలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ స్వీకరణ డేటా ఎంట్రీ డిజిటలైజేషన్ పనుల పురోగతిని తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఫారాలు పంపిణీ చేయడమే కాకుండా వాటిని పూర్తిగా పూరింపజేసి తిరిగి స్వీకరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఒక్కో ఫారం డేటా ఎంట్రీకి ఎక్కువ సమయం పడుతున్న ప్రాంతాల్లో అవసరమైన అదనపు సిబ్బందిని వినియోగించి పెండింగ్ తగ్గించాలని అన్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి ఒక కుటుంబంలో ఒకరి మ్యాపింగ్ పూర్తయితే మిగిలిన అర్హులైన సభ్యులందరికీ కూడా మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన ఓటర్లు మరణించిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేసి తగిన ఫాలోఅప్ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళలు వృద్ధులు దివ్యాంగులు తదితర వర్గాల ఓటర్లకు బీఎల్ఓలు అవసరమైన సహకారం అందించి ఫారాలు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ నెల 24వ తేదీ లోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నందున సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో కూసుమంచి తహసీల్దార్ సైదులు సూపర్వైజర్లు బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు పని కల్పించే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**





ట్రాన్స్మిషన్ సమస్యలను తెలుసుకునేందుకు పర్యటిస్తున్నట్లు తెలిపింది. అనంతరం వికసిత్ భారత్ జిరామ్ జి పథకంపై జిల్లా, మండల,జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా "వికసిత్ భారత్ జీరాంజి" పథకాన్ని బాగా అమలు చేస్తున్నారని అన్నారు. వికసిత్ భారత్ జీ రాంజీ పథకం కింద కూలీలు ఒకరోజు కూడా పని లేకుండా వేతనం లేకుండా ఉండకూడదన్నదే కేంద్ర ప్రభుత్వ అభిమతమని, అడిగిన వారందరికీ పని కల్పించాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ జిరాంజి పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంతో పోలిస్తే జీ రామ్ జి లో పని దినాలను 100 నుండి 125 కు పెంచడం జరిగిందని తెలిపారు. నల్గొండ జిల్లాలో కొత్తగా వచ్చిన వికసిథ్ భారత్ జీరాంజీ పథకం పై అందరికీ అర్థమయ్యే విధంగా కళాజాత బృందాల ద్వారా,ఇతర మార్గాల ద్వారా ప్రచార సామాగ్రి ద్వారా అవగాహన కల్పించడం అభినంద నీయమని, అంతేకాక వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం పట్ల కూడా ఆయన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీవోలు, ఏపీవోలతో వికసిత్ భారత్ జీ రామ్ జి పథకం అమలుపై అభిప్రాయాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వికసిత్ భారత్ జి రాంజీ పథకంపై సర్పంచ్ మొదలుకొని గ్రామపంచాయతీ కార్యదర్శి వరకు అందరికీ అవగాహన కల్పించడం జరిగిందని, కళాజాత ద్వారా ప్రత్యేక ప్రచార రతాలను ఏర్పాటు చేసి గ్రామాలలో ప్రజలకు జి రాంజీ పథకంపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు .ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావం వల్ల పని లేక కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో వికసిత్ భారత్ జీ రామ్ జి పథకం కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, వర్షపాతం తక్కువగా ఉన్న ప్రదేశాలలో కూలీలను ప్రోత్సహించేందుకు ఈ పథకం బాగా ఉపయోగపడుతుందన్నారు. వికసిత్ భారత్ పథకం స్టేట్ ప్రాజెక్టు ఆఫీసర్ మురళి రాష్ట్ర,జిల్లా గణాంకాలను కేంద్ర బృందం ముందు ఉంచారు.

ఈ సందర్భంగా పలువురు ఎంపీడీవోలు, ఏపీఓ లు మాట్లాడుతూ జి రాంజీ పథకంలో పని దినాలు పెంచడం, అలాగే ఎక్కువ పనులను చేర్చడం పట్ల కూలీలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అయితే స్థానికంగా నిర్మాణ పనులను జిరాంజీ పథకంలో చేర్చాలని, హర్టికల్చర్, బావులు తదితర పనులు చేపట్టేందుకు ప్రస్తుతం ఉన్న రెండు లక్షల రూపాయల సీలింగ్ నిబంధన తొలగించాలని, జిరాంజీ పథకం కింద మొదటి బిల్లు చెల్లించిన తర్వాతే రెండవ బిల్లు అప్లోడ్ చేసేందుకు అవకాశం ఉన్నందున బిల్లుల చెల్లింపులు ఆలస్యాన్ని నివారించేలా సాఫ్ట్వేర్ రూపొందించాలని, కూరగాయల పందిళ్ళు వేసుకునేందుకు జి రాంజీ పథకం కింద అవకాశం కల్పించాలని, అంగన్వాడీ భవనాల మరమ్మతులు చేపట్టేందుకు జిరాంజీ పథకం కింద అవకాశం కల్పించాలని కోరారు. అంతేకాక వికలాంగులకు ఎక్కువ పని దినాలు ఇవ్వాలని, సామూహికంగా కూలీలు పని చేసుకునేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ శేషు, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి డి ,డిఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డిపిఓ శంకర్ నాయక్, పంచాయతీ రాజ్ ఈ ఈ గిరిధర్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వికసిథ్ భారత్ జి రామ్ జిపై రూపొందించిన గోడ పత్రికలను వీరావిష్కరించారు.

# భాష విద్యార్థికి సులభంగా అర్థం కావాలి

**నిత్య జీవితంలో ఆ పదాలు వినియోగించేలా సామర్థ్యాలు మెరుగు పడాలి**

**పిల్లలు ఆసక్తితో బడికి వచ్చేలా బోధించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని విన్న జిల్లా కలెక్టర్**





**రాజన్న సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :** తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి సులభంగా అర్థం అయ్యేలా ఉపాధ్యాయులు భాషను బోధించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ లో భాగంగా ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ శిక్షణ ఇస్తుండగా, మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విన్నారు. ప్రతి సారి బోధించే ఉపాధ్యాయులు విద్యార్థుల స్థానంలో కూర్చుని పాఠాలు వినడం, వారి అనుభవాలను, శిక్షణ ప్రక్రియపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయు లకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతా నగర్ సిరిసిల్ల, ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు శిక్షణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, ప్రాథమిక స్థాయి ఎంఆర్ పీలకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ అంశాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేటలో శిక్షణ కొనసాగుతున్నది.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు అందించే ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ ఎంతో మేలు చేకూరుస్తుందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశం రోజు వారి బోధనలో ఉపయోగించాలని సూచించారు. విద్యార్థి కేంద్రీకృత, వివిధ రంగులు ఉపయోగిస్తూ.. కృత్యదార బోధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీష్, హిందీ పదాలు సులభంగా నేర్చుకునేలా బోధించాలని ఆదేశించారు. రోజు వారి జీవితంలో భాగంగా వినియోగించే పదాలు, అంకెలు, పండ్లు, ఇతర విషయాలు సులభంగా నేర్చుకునేలా బోధించాలని తెలిపారు. బోధనలో టీఎల్ఎంలు వినియోగించి. విద్యార్థులు ఆసక్తితో బడికి వచ్చేలా వివరించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్, మ్యాథ్స్ ఇతర అంశాల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలు మెరుగు అయ్యేలా తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయులందరూ శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో అమలు చేయాలని, మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, తహసీల్దార్ మహేష్, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత



**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి :** రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేసి ఎమ్మార్వో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్లంల యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదయిందని, వరికి ప్రత్యామ్నాయ మెట్ట పంటలను సాగు చేసే రైతులకు ప్రోత్సాహకంగా ఎకరాకు 8000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆశించినంతగా ఇంకా వానలు పడటం లేదు.ఈ ఏడాది సేద్యం ఎలా వుంటుందనే భయ ఆందోళనలతో రైతులు పడిన కొద్ది వర్షాల కే పత్తి విత్తనాలు వేశారు. దాదాపు విత్తనాలు 30% మొలకెత్తలేదు. నకిలీ విత్తనాల బెడత వల్ల కొన్ని జిల్లాల్లో రైతులు యిబ్బందుల కు గురవుతున్నారు. 17 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. మెట్ట పంటలకు అవసరమయ్యే విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వరి పండిన పొలాలను మెట్ట పంటలకు మళ్ళించాలంటే అవసరమైన భూసారాన్ని పెంచడానికి అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, మంచి దిగుబడి ఉండదని, పంటలకు మద్దతు ధరలు గ్యారెంటీగా అమలవుతాయా..? అన్న సందేహాలతో రైతులు ఆందోళన పడు తున్నారన్నారు. వీటిని అధిగమించడానికి రైతులకు ధైర్యాన్ని ప్రోత్సాహాన్ని ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని,మెట్ట పంటలన్నింటికీ మద్దతు ధరలను గ్యారెంటీగా అమలు కావడానికి మార్కెట్ శక్తులను నియంత్రించాలని, అవసరమైతే మార్కెట్లు జోక్యం నిధులను కేటాయించి మద్దతు ధరలు అందేలా గా చర్యలు తీసుకోవాలన్నారు.రైతులు ధైర్యంగా భవిష్యత్తులో కూడా

పంటల మార్పిడి విధానాన్ని అమలు చేయటానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రైతు అనుకూల చర్యలను ప్రకటించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిప్పి రాల శ్రీకాంత్ , ఎస్ డి ఫయాజ్,కనుక అశోక్,జంపాల మల్లయ్య, నాగులగాని మల్లయ్య, మనోజ్ కుమార్, జంపాల నవీన్, గొలుసుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రీ -సర్వే, నక్ష పనులు బాధ్యతయుతంగా నిర్వహించాలి

### లైసెన్స్ సర్వేయర్లకు దిశ నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**జగిత్యాల అక్షితబ్యూరో:** సోమవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు నక్ష, రీ – సర్వే పనులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన లైసెన్స్ సర్వేయర్లు 197 మంది చేయవలసిన పనులను సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు నక్ష, రీ – సర్వే కార్యక్రమాలలో పాల్గొని విధులు మరియు గౌరవ వేతనాల గురించి వివరించారు.

రీ – సర్వే మరియు నక్ష సర్వేలలో పాల్గొనని లైసెన్స్ సర్వేయర్లు జూలై 20 లోపు విధులలో హాజరు కానట్లయితే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, సిసిఎల్ఏ ల ఆదేశాల మేరకు లైసెన్సులు తొలగిస్తామని అన్నారు.

అందరూ సరైన సమయంలో ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సర్వే ఏడి కిషన్ ప్రసాద్, లైసెన్సుడు సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఎల్1 జాబితాలో గల కచ్చ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎల్ 1 జాబితాలో ఉన్న కచ్చ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, గెజిటెడ్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఎల్ 1 జాబితాలోని కచ్చ ఇండ్లు గల లబ్ధిదారుల జాబితా పరిశీలన, మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల 2వ విడత కొరకు ఎల్ 1 జాబితాలో గల



కచ్చా ఇండ్లు గల లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి వాస్తవ పరిస్థితులపై విచారణ జరిపి నివేదికలు వెంటనే అందించాలని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే గృహ నిర్మాణ శాఖ పి.డి. దృష్టికి తీసుకురావాలని, ఎల్ 1 జాబితాలో కచ్చా ఇండ్లుగా నమోదైన ఇండ్ల వివరాల సంఖ్య 2 వేల 300 గా ఉందని, అందులో ఇప్పటి వరకు 1 వేయి 800 ఇలా పరిశీలన పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 500 ఇండ్లు పరిశీలన పూర్తి చేయవలసి ఉందని తెలిపారు. గెజిటెడ్ అధికారులు ఇండ్ల పరిశీలన త్వరగా పూర్తిచేయాలని, మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి సాధించాలని తెలిపారు. మొదటి విడతలో 9 వేల 306 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 683 ఇండ్లు పూర్తి చేశారని, మిగతా ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి త్వరగా ఇండ్లు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 20వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి.డి. ప్రకాష్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గెజిటెడ్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు..

### ప్రజల అప్రమత్తతే మోసాల నివారణకు కీలకం

### జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** సైబర్ నేరగాళ్లు రోజురోజుకు కొత్త పద్ధతులను అవలంబిస్తూ అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని భారీ మొత్తంలో డబ్బులు కాజేస్తున్నారని మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా “మీ డబ్బులు డబుల్ అవుతాయి”, “సెంట్రల్ గవర్నమెంట్ గ్యారెంటీ”, “100% సేఫ్ ఇన్వెస్ట్మెంట్” వంటి ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ మోసగాళ్లు ప్రజలను వలలో వేసేందుకు ప్రయత్నిస్తున్నారని జిల్లా ఎస్పీతెలిపారు. ఇటువంటి ప్రకటనలను చూసి ఎలాంటి ధృవీకరణ లేకుండా డబ్బులు పెట్టుబడి పెట్టవద్దని ప్రజలకు సూచించారు. ఇటీవలి కాలంలో నకిలీ పెట్టుబడి పథకాలు, ప్రభుత్వ పేర్లతో నడిచే మోసాలు పెరుగుతున్నాయని అధికారులు హెచ్చరిస్తున్నారు.

జిల్లాలో సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు నిరంతరం సూచనలు అందిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా అనుమానాస్పద పెట్టుబడి లింకులు, సోషల్ మీడియా పోస్టులు లేదా ఫోన్ కాల్స్ ద్వారా డబ్బులు పెట్టమని కోరితే వెంటనే అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రజలు పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థ నిజమైనదేనా, ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా అనే విషయాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని ఎస్పీ సూచించారు. అధిక లాభాలు, తక్కువ సమయంలో డబ్బులు రెట్టింపు అవుతాయని చెప్పే పథకాలు ఎక్కువగా మోసపూరితమైనవే కావచ్చని హెచ్చరించారు. అధికారిక ధృవీకరణ లేని లింకులను క్లిక్ చేయడం, వ్యక్తిగత బ్యాంకు వివరాలు ఎవరికీ తెలియజేయకూడదన్నారు.

సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 జాతీయ సైబర్ హెల్ప్లైన్కు కాల్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

## హెల్ప్ డెస్క్ ఏర్పాటు



**రాజన్నసిరిసిల్ల అక్షిత బ్యూరో:** తెలంగాణలో ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించేందుకు బూత్ లెవెల్ అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పిలుపునిచ్చారు.

సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని 6, 7వ వార్డుల్లో నిర్వహించిన ఓటర్ హెల్ప్ డెస్క్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఎంతో కీలకమైందని, ఆ హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

బూత్ లెవెల్ అధికారులకు ప్రజలు ఈ నెల 18-07-2026 లోపు సరైన సమాచారం అందించాలని, ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో స్వయంగా పరిశీలించుకోవాలని సూచించారు. కొత్తగా ఓటు హక్కు పొందాల్సిన వారు నమోదు చేసుకోవాలని, తప్పులుంటే సవరణలు చేయించుకోవాలని కోరారు.

సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు మాట్లాడుతూ.. ఓటర్లకు అవగాహన కల్పించడంతో పాటు కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ ప్రక్రియలో సహాయం చేసేందుకు సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ బూత్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల జగన్, సూపర్వైజర్లు సబ్బని వేణు, బొప్ప దేవయ్య, కాంగ్రెస్ నాయకులు అలవాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా మహిళా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని

# ఆకస్మికంగా తనిఖీ

**జూలై 30లోగా గురుకుల విద్యార్థులందరికీ యూనిఫాంల పంపిణీ పూర్తి చేయాలి**

**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆగస్టు 15లోగా ఏకరూప దుస్తులు అందేలా చర్యలు చేపట్టాలి**

**నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ కొలతలకు అనుగుణంగా యూనిఫాంలు కుట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలు, వివిధ గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఏకరూప దుస్తులు నాణ్యతతో, సమయానికి అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.

నాగర్ కర్నూల్ పట్టణంలోని ఉయ్యాలవాడలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అక్కడ జరుగుతున్న యూనిఫాంల కుట్టు పనులను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, గురుకుల జూనియర్ కళాశాల, మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, నాగర్ కర్నూల్ పట్టణంలోని ఉర్దూ అర్బన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం సిద్ధం చేస్తున్న యూనిఫాంల తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. యూనిఫాంల కోసం వచ్చిన వస్త్రం, ఇప్పటికే కటింగ్ చేసిన గుడ్డలు, కుట్టిన దుస్తులు, ప్రతి తరగతికి సంబంధించిన కొలతల రికార్డులను నిశితంగా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు కుట్టే ప్రతి యూనిఫాం ఆయా విద్యార్థుల కొలతలకు సరిగ్గా సరిపోయే విధంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం



చేశారు.

ఒక తరగతి విద్యార్థుల కొలతలను మరో తరగతికి వినియోగించకుండా, ప్రతి తరగతికి ప్రత్యేకంగా నమోదు చేసిన కొలతల ఆధారంగానే కుట్టు పనులు చేపట్టాలని, యూనిఫాంల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, కుట్టు విధానం, ఫినిషింగ్, బటన్లు, కాలర్లు, సైజులు తదితర అంశాల్లో ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.

నాగర్ కర్నూల్ మెప్మా మహిళా సంఘ సభ్యురాలు భాగ్యమ్మ ఆధ్వర్యంలో 30 మంది టైలర్లు యూనిఫాంల తయారీలో నిమగ్నమై ఉన్నారని మెప్మా అధికారిని సోఫియా కలెక్టర్‌కు వివరించారు. మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలకు చెందిన 480 మంది విద్యార్థినులు, గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన 296 మంది విద్యార్థినులు, మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు చెందిన 461 మంది విద్యార్థులు, నాగర్ కర్నూల్ పట్టణంలోని ఉర్దూ అర్బన్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 120 మంది విద్యార్థులకు యూనిఫాంలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం వందలాది మంది విద్యార్థులకు అవసరమైన యూనిఫాంల తయారీ పనులు వేగంగా కొనసాగుతున్నాయని,

ఈ వివరాలన్నింటినీ పరిశీలించిన జిల్లా కలెక్టర్, జూలై 30వ తేదీలోగా గురుకులాలు, మైనార్టీ గురుకులాలు, ఉర్దూ అర్బన్ పాఠశాలలకు సంబంధించిన యూనిఫాంలన్నింటినీ పూర్తి చేసి సంబంధిత విద్యాసంస్థలకు పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడా ఆలస్యం జరగకుండా ప్రతిరోజూ పనుల పురోగతిని సమీక్షిస్తూ లక్ష్యాలను సాధించాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ......., రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట మెప్మా పరిధిలోని గురుకుల విద్యాలయాలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీలు), ఇతర రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులందరికీ ఈ నెల 30వ తేదీలోగా యూనిఫాంల పంపిణీ పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, కలెక్టర్ సూచించారు.

మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా సంఘాలకు యూనిఫాంల కుట్టు బాధ్యతలు అప్పగించడం ద్వారా జిల్లాలో వేలాది మంది మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని మహిళా సంఘాలు సమర్థవంతంగా వినియోగించుకుని నాణ్యమైన యూనిఫాంలను సమయానికి సిద్ధం చేసి ప్రభుత్వానికి మహిళా సంఘాలపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలని కలెక్టర్ సూచించారు.

ప్రతి యూనిఫాంను అత్యంత శ్రద్ధతో కుట్టాలని, కుట్టు పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, విద్యార్థులు ధరించినప్పుడు సౌకర్యవంతంగా ఉండే విధంగా కుట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతను పాటించడంతో పాటు సమయపాలనకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని టైలర్లకు సూచించారు.

కుట్టు పనులు పూర్తయిన అనంతరం యూనిఫాంలను సంబంధిత పాఠశాలలకు త్వరితగతిన పంపిణీ చేసి విద్యార్థులు కొత్త విద్యాసంవత్సరంలో ప్రారంభం నుంచే ప్రభుత్వ ఏకరూప దుస్తులు ధరించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, మెప్మా అధికారి సోఫియా, సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధి భాగ్యమ్మ, టైలర్లు తదితరులు ఉన్నారు.

# ఎస్ఐఆర్ పై ఓటర్లకు అవగాహన కార్యక్రమం

**కోదాడ అక్షిత ప్రతినిధి:** ఆవోపా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఇమ్మడి రమేష్ సూచనల మేరకు ఈరోజు కోదాడ పట్టణంలోని 31 వ వార్డ్ నందు గల 216 పోలింగ్ బూత్ కు సంబంధించి బృందావన్ అపార్ట్ మెంట్ నందు ఎస్ ఐ ఆర్ పై కోదాడ పట్టణ ఆవోపా ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్య క్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమములో

కోదాడ పట్టణ ఆవోపా అధ్యక్షులు కందిబండ వెంకటేశ్వర్లు, బి ఎల్ ఓ





లలిత , బి ఎల్ ఎ కొండ్లే చంద్రకళ, అవొపా వెంపటి వెంకట రమణ, పట్టణ కోశాధికారి ఓరుగంటి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి కొండ్లే రవి కుమార్, యదా సుధాకర్ లు పాల్గొని పలు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆవోపా పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆవోపా సామాజిక సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందు ఉంటుందన్నారు . కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న కార్యక్రమంలో మా వంతు బాధ్యతగా కోదాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఓటర్లకు ఉన్న సందేహాలను తీర్చుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు శ్రీనివాసరావు, పందిరి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నీళ్లు ఇవ్వాలి..

**విద్వేషపూరిత వ్యాఖ్యలు మానుకోవాలి..**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య**




**రాజన్నసిరిసిల్ల అక్షితబ్యూరో :** రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావంతో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతుల పంట పొలాలకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వెంటనే సాగునీరు విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాజన్న సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న తోట ఆగయ్య మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాల కోసం ఈ డిమాండ్ చేసిన బీఆర్ఎస్ నాయకులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. రాజకీయ విభేదాలు ఉన్నా వ్యక్తులపై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. రైతుల సమస్యలను పక్కనబెట్టి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా, కరువుతో ఇబ్బందులు పడుతున్న రైతులకు సాగునీరు అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. రైతుల పట్ల తమ సంఘీభావాన్ని తెలియజేస్తూ బీఆర్ఎస్ నాయకులు రక్తదానం చేశారని, రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రక్తం ప్యాకెట్స్, ప్లకార్డ్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాఫ్‌స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు, గూడూరి ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**తెలంగాణ రాష్ట్ర 5వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ ప్రసాద్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**



**జగిత్యాల అక్షితబ్యూరో:** మల్కాజిగిరి కమిషనరేట్ వేదికగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 5వ పోలీస్ స్పోర్ట్స్ మీట్--2026 లో జగిత్యాల జిల్లా పోలీసు శాఖకు చెందిన కానిస్టేబుల్ గడ్డం ప్రసాద్ కరాటే పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి అండర్-75 కేజీల విభాగంలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు.

ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్. కానిస్టేబుల్ గడ్డం ప్రసాద్ ను ప్రత్యేకంగా అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జగిత్యాల జిల్లా పోలీసు శాఖకు గౌరవం తీసుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ ఇతర పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీలలో కూడా విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సైదులు పాల్గొని కానిస్టేబుల్ ప్రసాద్ ను అభినందించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## రామబంటు హనుమాన్‌కి ఘనంగా ఆకు పూజ అభిషేకాలు



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పట్టణ పరిధిలోని దొరకుంట చెరువు ఒడ్డున కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి విగ్రహానికి ఈరోజు మంగళవారం అభిషేకాలు, ఆకు పూజ, ఆంజనేయ స్వామి అష్టోత్తరాలు నీరాజనం మంత్రపుష్పాలు వేద పండితులు సిద్ధార్థ శర్మ ఘనంగా నిర్వహించారు. భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరుస్తూ ,స్వామిని నమ్మిన వారికి పిలిస్తే పలికే దైవంగా అభయమిస్తున్నాడని భక్తులు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రావిళ్ళ కృష్ణారావు మాలతి దంపతులు తన కూతురు లండన్ లో జాబు కొరకు ఆంజనేయ స్వామికి మొక్కుకోగా ఆ కోరిక నెరవేరడంతో ఈరోజు స్వామివారికి అభిషేకాలు, పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, అల్పాహారం అందించారు

## కాంగ్రెస్ నాయకుడు జక్కిడి శివ చరణ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని నిరసన



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై కాంగ్రెస్ నాయకుడు జక్కిడి. శివ చరణ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కొత్తకోట మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గ బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు రాములు యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై కాంగ్రెస్ నాయకుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు కొణిదెల సురేఖ చిరంజీవి పై మారు మాట మాట్లాడకుండా బీసీ యాదవు మహిళా పైన మాత్రమే ఎందుకు అక్కసుస్తో, దుర్బుధితో కక్ష గట్టి మాట్లాడినావు దీనికి ప్రతిఫలంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు బీ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర యాదవ సమాజానికి బహిరంగ క్షమాపణ చెబుతూ తక్షణమే జక్కిడి శివ చరణ్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కాటమరాజు వారసులైన తెలంగాణ యాదవ సమాజం పై ఇలాంటి అవమానకర వ్యాఖ్యలు చేసిన జక్కిడి శివ చరణ్ రెడ్డిని వెంటనే యూత్ కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సస్పెండ్ చేయలేదంటే రాబోయే రోజుల్లో యాదవుల మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉండదని హెచ్చరిస్తూ ఇప్పుడు రెడ్డి సంఘాల జేఏసీ వైఖరి ఏమిటో తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముంత సత్యం యాదవ్, మాజీ వార్డు సభ్యులు వెంకటన్న గౌడ్, తిమ్మన్న యాదవ్, సుతారి విజయ్ కుమార్, రామచంద్రయ్య ముదిరాజ్, కొల్లంపల్లి యాదవ్ గొర్రెల పెంపక దారుల మాజీ డైరెక్టర్ మరియు కొత్తకోట పట్టణ బహుజన కులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సదరం ధ్రువపత్రాల జారీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం సర్టిఫికెట్ అందించాలి**

**నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సదరం క్యాంప్‌ను ఆకస్మికంగా తనిఖీ**

**జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**



**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:** దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారికి వివిధ సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి, పెన్షన్, ప్రయాణ రాయితీలు తదితర ప్రభుత్వ సేవలను పొందేందుకు అవసరమైన సదరం ధ్రువపత్రాల జారీ ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో కొనసాగుతున్న సదరం ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడి ఏర్పాట్లు, వైద్య పరీక్షల నిర్వహణ, ధ్రువ పత్రాల జారీ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. క్యాంప్‌లో వైద్యులు నిర్వహిస్తున్న పరీక్షలను ప్రత్యక్షంగా గమనించి, దివ్యాంగ అభ్యర్థులకు అందుతున్న సేవలపై కలెక్టర్ ఆరా తీశారు.

ఈ సందర్భంగా మీ సేవ కేంద్రాల ద్వారా ముందస్తుగా నమోదు చేసుకున్న అభ్యర్థులు శారీరక, దృష్టి, వినికిడి, మానసిక, బహుళ వైకల్యాలు తదితర విభాగాలకు సంబంధించిన ప్రత్యేక వైద్యుల సమక్షంలో పరీక్షలు చేయించు కుంటున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి అభ్యర్థిని వైద్య నిపుణులు క్షుణ్ణంగా పరీక్షించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వైకల్య శాతాన్ని నిర్ధారిస్తున్న తీరును గమనించారు.

అనంతరం సంబంధిత స్పెషలిస్ట్ వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, క్యాంప్ నిర్వాహకులతో కలెక్టర్ సమావేశమై సదరం ధ్రువపత్రాల జారీకి అనుసరిస్తున్న విధివిధానాలపై సమీక్ష నిర్వహించారు. ఏయే రకాల వైకల్యాలకు ఏ ప్రమాణాల ప్రకారం ధ్రువపత్రాలు జారీ చేస్తున్నారో అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తుదారుడికి సంబంధించిన వైద్య నివేదికలు, పరీక్షల వివరాలు, స్పెషలిస్ట్ వైద్యుల అభిప్రాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సదరం ధ్రువపత్రాల జారీ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం లేదా పొరపాట్లకు తావు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, పూర్తిస్థాయి వైద్య పరీక్షల అనంతరమే ధ్రువపత్రాలు జారీ చేయాలని, అర్హులైన ఒక్క దివ్యాంగుడూ ధ్రువపత్రానికి దూరం కాకుండా చూడాలని, అదే సమయంలో అనర్హులకు సర్టిఫికెట్లు జారీ కాకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య బృందాన్ని కలెక్టర్ ఆదేశించారు.



క్యాంప్‌కు వచ్చిన దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులతో కలెక్టర్ మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. వైద్య పరీక్షల కోసం ఎక్కువసేపు వేచి ఉండకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, వృద్ధులు, మహిళలు, చిన్నారులు, తీవ్ర వైకల్యం కలిగిన వారికి ప్రాధాన్యత కల్పించాలని, క్యాంప్‌లో తాగునీరు, కూర్చునే సౌకర్యం, వీల్‌చైర్లు, సహాయక సిబ్బంది వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ..., సదరం ధ్రువపత్రం దివ్యాంగుల జీవితంలో అత్యంత కీలకమైన పత్రం అని, ఈ ధ్రువపత్రం ఆధారంగానే ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలు, దివ్యాంగుల పెన్షన్, విద్యా రాయితీలు, ఉపాధి అవకాశాలు, ఇతర ప్రభుత్వ సేవలు అందుతాయని తెలిపారు. అందువల్ల ధ్రువపత్రాల జారీ ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, వేగవంతంగా, పారదర్శకంగా అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని, సదరం క్యాంప్‌కు వచ్చే ప్రతి దివ్యాంగుడిని గౌరవంగా, సానుభూతితో చూసి అవసరమైన సహాయం అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, సంబంధిత స్పెషలిస్ట్ వైద్యులు రోహిత్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు,సదరం క్యాంప్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గిరిజన నిరుద్యోగులు యువతీ,యువకులు వరల్డ్ యూత్ స్కిల్ డేలో పాల్గొనండి

**ఐటీడీఏ పి.ఓ. బి. రాహుల్...**

**భద్రాచలం అక్షిత న్యూస్ :** వరల్డ్ యూత్ స్కిల్ డే సందర్భంగా భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిరుద్యోగులైన గిరిజన యువత యువకులకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించ పడుతుందని ఈ నేపథ్యంలో యువత నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడి పిఒ తెలిపారు.. అర్హులైన గిరిజన యువతీ యువకులు ఈ సదస్సులో పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఐ.టి.డి.ఎ. భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**ఉచిత శిక్షణ కార్యక్రమాల వివరాలు**

జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్– పురుషులు/ మహిళలు, వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు, 94 రోజులు శిక్షణ.

బ్యూటీ తెరపిస్ట్– మహిళలు, వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు, 108 రోజులు శిక్షణ.

**ఐ టి సి భద్రాచలంలో..**

వేర్ హౌస్ సూపర్వైజర్– పురుషులు/ మహిళలు, వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు, 178 రోజులు శిక్షణ.

గెస్ట్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్– పురుషులు/ మహిళలు, వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు, 113 రోజులు శిక్షణ.

కంప్యూటర్ హార్డ్వేర్ టెక్నీషియన్– పురుషులు/ మహిళలు, వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు, 108 రోజులు శిక్షణ.



**వై టి సి ఇల్లందు**

మల్టీ స్కిల్ టెక్నీషియన్ ( ఎలక్ట్రికల్)– పురుషులు/ మహిళలు, వయసు 18 నుండి 35 సంవత్సరాల లోపు, 94 రోజుల శిక్షణ. జనరల్ డ్యూటీ అసిస్టెంట్– మహిళలు, వయసు 18 నుండి 35 సంవత్సరాల లోపు, 94 రోజుల శిక్షణ.

సోలార్ పంప్ టెక్నీషియన్– పురుషులు, వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు, 89 రోజుల శిక్షణ.

మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్– పురుషులు/ మహిళలు, వయసు 18 నుండి 35 సంవత్సరాల లోపు 89 రోజుల శిక్షణ.

**అశ్వరావుపేట గిరిజన భవనము**

బ్యూటీ తెరపిస్ట్– మహిళలు వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు 108 రోజుల శిక్షణ.

బ్రైడల్ ఫ్యాషన్ అండ్ పోర్ట్ఫోలియో మేకప్ ఆర్టిస్ట్– మహిళలు, వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు, 122 రోజుల శిక్షణ.

డొమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్– పురుషులు/ మహిళలు, వయసు 18 నుండి 30 సంవత్సరాల లోపు, 98 రోజుల శిక్షణ.

మూడువైటీసీలలో శిక్షణ తీసుకునే యువతి యువకులకు శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్ మరియు శిక్షణ తదనంతరం సర్టిఫికేట్ కల్పించబడును.

అర్హత గల వారు ఆధార్ కార్డ్, కులం, పాస్ ఫోటో, స్టడీ పత్రాలతో ఈనెల 15వ తేదీ బుధవారంనాడు ఉదయం 09.00 గం.లకు ఐ.టి.డి.ఎ. భద్రాచలం గిరిజన భవనం నందు దరఖాస్తు చేసుకోగలరని కోరుతూ పూర్తి సమాచారం కొరకు 7993102529 ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని ఆయన కోరారు.

# గోదావరి పుష్కరాలకు పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్లాలి..

## జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**రోజుకు 10 నుంచి 15 లక్షల మంది భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలి**

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘాట్లు, రహదారులు, దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం**

**వీఐపీ మార్గాలు, పాదచారుల ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు శాస్త్రీయంగా రూపొందించాలి**

**195 మీటర్ల ఎత్తులో కొత్త స్నాన ఘాట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**జగిత్యాల అక్షితబ్యూరో:** రానున్న గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలోని వాల్గొండ, ఎర్దండి తదితర పుష్కర ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ నుండి సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ప్రైవేట్ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధి సిద్ధార్థ్ పాల్గొని గోదావరి పుష్కరాలకు సంబంధించి టియర్-1, టియర్-2, టియర్-3 ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, భక్తుల సౌకర్యాలు, విజయవంతమైన నిర్వహణకు అవసరమైన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ,లి గోదావరి పుష్కరాల సందర్భంగా ఒక్క భక్తుడికైనా అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో రోజుకు 10 నుంచి 15 లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు.

వాల్గొండ, ఎర్దండి వంటి ప్రధాన పుష్కర క్షేత్రాలకు వచ్చే భక్తుల సంఖ్యను అంచనా వేసి, అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సాధారణ భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా వీఐపీ మార్గాలను ప్రత్యేకంగా రూపొందించాలని సూచించారు. పుష్కర ఘాట్లతో పాటు సమీపంలోని దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణ పనులను చేపట్టాలని, అవసరమైన చోట్ల రహదారి విస్తరణ ప్రతిపాదనలు సిద్ధం చేసి అత్యవసర రహదారులకు



ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

భక్తులు సులభంగా ఘాట్లకు చేరుకునేలా పాదచారుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను శాస్త్రీయంగా రూపొందించాలని, అన్ని ప్రాంతాల్లో దిశా నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

సదర్మట్ బ్యారేజీ సమీపంలోని ప్రస్తుతం ఉన్న ఘాట్లు నీటమునిగే అవకాశమున్నందున 195 మీటర్ల ఎత్తులో కొత్త స్నాన ఘాట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

ఎస్ఆర్ఎస్పీ గేట్లు ఎత్తిన సమయంలో ప్రస్తుతం ఉన్న ఆలయాలు, ఘాట్లు ముంపునకు గురయ్యే పరిస్థితి ఉన్నందున ముంపు సమస్య రాకుండా తగిన ఎత్తులో కొత్త ఘాట్లను ఇంజినీరింగ్ ప్రమాణాలతో నిర్మించాలని కలెక్టర్ తెలిపారు.

కొత్తగా నిర్మించే ఘాట్లలో భక్తుల కోసం షవర్ సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని, సదర్మట్ బ్యారేజీ నీటిమట్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

ఎర్దండి దేవాలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనుల కోసం రూ.4.25 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి.రాజగౌడ్ , ఆర్ ు బి, పి.ఆర్. ఇంజినీరింగ్ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ప్రైవేట్ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భైంసాలో సంచలనం సృష్టించిన నసీర్ హత్య కేసు ఛేదనం

**డబ్బుల వివాదమే హత్యకు కారణం.. స్నేహితుడే నిందితుడు**

**సుత్తులతో దాడి చేసి హత్య.. మృతదేహాన్ని బాక్సులో తరలించి మురుగు కాలువలో పడేసిన వైనం, సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో నిందితుడి అరెస్ట్, ఏఎస్పీ, సీఐ వివరాల వెల్లడి**

**నిర్మల్ అక్షిత బ్యూరో, జూలై 13:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో చోటుచేసుకున్న నసీర్ అహ్మద్ హత్య కేసును పోలీసులు స్వల్ప వ్యవధిలోనే ఛేదించారు. డబ్బుల వివాదమే హత్యకు దారితీసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. మృతుడి స్నేహితుడే ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించి నిందితుడిని అరెస్ట్ చేశారు.

భైంసా పట్టణంలోని న్యూ ఆబాదికి చెందిన వెల్డింగ్ వర్క్ చేసే నసీర్ అహ్మద్ (27) ఈ నెల 11వ తేదీన మధ్యాహ్నం ఆటోనగర్ చోటా బ్రిడ్జి సమీపంలోని మురుగు కాలువలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన విషయం తెలిసిందే. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి భైంసా ఏరియా ఆసుపత్రి




మార్చురీకి తరలించారు.

మృతదేహం ఫొటోలు ప్రచారం చేయడంతో నసీర్ తండ్రి మక్బూల్ అహ్మద్ వచ్చి తన కుమారుడిగా గుర్తించారు. మృతుడి శరీరంపై గాయాలు ఉండటంతో అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దర్యాప్తులో భాగంగా మృతుడి కుటుంబ సభ్యులు, స్నేహితులను విచారించిన పోలీసులు, పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. అలాగే సెల్‌ఫోన్ కాల్ డేటా, ఇతర సాంకేతిక ఆధారాలను విశ్లేషించారు. ఈ క్రమంలో నసీర్ చివరిసారిగా తన స్నేహితుడు మొహమ్మద్ సఫ్రాన్ అహ్మద్ (19)తో కలిసి ఉన్నట్లు గుర్తించారు. పోలీసుల విచారణలో గతంలో జరిగిన డబ్బుల వివాదం కారణంగా గ్యారేజీలో ఇద్దరి మధ్య గొడవ జరిగినట్లు తేలింది. ఆ సమయంలో సఫ్రాన్ రెండు సుత్తులతో నసీర్ తలపై పలుమార్లు దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.

### స్వాధీనం చేసుకున్న వస్తువులు

మృతుడి మోటార్ సైకిల్, మొబైల్ ఫోన్ హత్యకు ఉపయోగించిన రెండు సుత్తులు మృతదేహం తరలించేందుకు ఉపయోగించిన ఐరన్/సీఓ మెషిన్ బాక్స్ ఇతర భౌతిక, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలు నేరస్థలానికి సంబంధించిన ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను పరిశీలించడంతో పాటు సీసీటీవీ ఫుటేజీలు, డిజిటల్ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలను సేకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆధారాలను కోర్టులో సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఈ కేసు వివరాలను భైంసా ఏఎస్పీ, భైంసా టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మీడియా సమావేశంలో వెల్లడించారు. కేసుకు సంబంధించిన తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

# ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యను సన్మానించిన బేగరి రాజు



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, దళిత గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం జరుగుతున్న దాడులను అరికట్టాలని ఉద్దేశంతో 1995లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమల్లోకి వచ్చిందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు సోమవారం నాడు హైదరాబాద్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగిందని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా మెంబర్ బేగరి రాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళిత ఆదివాసుల పైన అత్యాచారాలు, మానభంగాలు మడర్లు రోజుకు ఏదో ఒకచోట ఒకటి లేదా రెండు జరుగుతున్నాయని అలాంటివి జరగకుండా రాష్ట్రంలో జిల్లాల్లో ప్రత్యేకంగా ఒక కమిటీ నియమించి పరిష్కారం దిశగా ఉండాలని ఉద్దేశంతో జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీకి రంగారెడ్డి జిల్లా మెంబెర్ గా ఎన్నికైనందుకు బేగరి రాజును ప్రత్యేకంగా అభినందించిన ఈ కార్యక్రమం లో దళిత సేన జాతీయ అధ్యక్షులు జె.బి రాజు, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మయ్య, జిల్లా శంకర్, రాంబాబు నాయక్, అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్,అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్ యాదగిరి, రాజేష్, ఇమ్మల్, తదితరులు పాల్గొన్నారు.

# ఖాజీపూర్‌లో ఇసుక క్వారీని రద్దు చేయాలని గ్రామస్థుల ధర్నా



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కొత్తపల్లి రూరల్ మండలం ఖాజీపూర్ గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీ వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఆ క్వారీని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి అంజనీ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. క్వారీ వద్దే బైఠాయించి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేయడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్వారీ కార్యకలాపాల వల్ల వెలువడుతున్న ధూళితో గ్రామాల్లోని ప్రజలు శ్వాసకోశ ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు.నిత్యం వందలాది ఇసుక లారీలు తిరగడంతో గ్రామంలోని రోడ్లు పూర్తిగా పాడయ్యాయని, దీనివల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. అడ్డగోలుగా ఇసుకను తరలించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, దీనివల్ల వ్యవసాయం, తాగునీటికి ఇబ్బందులు కలుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రింబవళ్లు జరుగుతున్న ఇసుక తరలింపు వల్ల గ్రామస్థుల భద్రతకు ముప్పు వాటిల్లుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోమటిరెడ్డి అంజనీ కుమార్ మాట్లాడుతూ "గ్రామ ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా, నిబంధనలకు విరుద్ధంగా క్వారీని కొనసాగిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గ్రామ అవసరాలకు, కనీసం ప్రభుత్వ అవసరాలకు కూడా ఇసుకను ఇవ్వకుండా క్వారీ నిర్వాహకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా గ్రామంలో భూగర్భ జలాలు అడగండి పోతున్నాయని, స్థానికుల ఆరోగ్యం, జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ క్వారీని రద్దు చేయాలనీ లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తాం" అని ఆయన హెచ్చరించారు..క్వారీ కార్యకలాపాలను తక్షణమే నిలిపివేసి, ఉన్నతాధికారుల బృందంతో విచారణ జరిపించాలని, గ్రామానికి శాశ్వత పరిష్కారం చూపాలంటూ గ్రామస్తులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# బస్టాండ్‌లో ఆటోల అడ్డగోలు ప్రవేశం.. ఇకపై సహించేది లేదు....!

**బస్సుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు**

**ఆర్మూర్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి**





**ఆర్మూర్,అక్షిత ప్రతినిధి:** ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో ఆటో డ్రైవర్ల అడ్డగోలు ప్రవేశంతో బస్సుల రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆర్మూర్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంగళవారం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ, కొందరు ఆటో డ్రైవర్లు నిబంధనలను పట్టించుకోకుండా తమ వాహనాలను బస్టాండ్ లోపలి వరకు తీసుకొస్తూ ఇన్, అవుట్ మార్గాలను ఆక్రమిస్తున్నారని తెలిపారు. దీంతో బస్సులు సకాలంలో లోపలికి రావడం, బయటకు వెళ్లడం కష్టంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రతకు సైతం ముప్పు ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. ఆటో డ్రైవర్లు నిర్ణీత ప్రదేశాల్లోనే వాహనాలను నిలపాలని, బస్టాండ్ ఇన్--అవుట్ మార్గాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకోవద్దని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ బస్టాండ్ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తే సంబంధిత అధికారుల సహకారంతో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేడు ఖమ్మంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో చర్చా వేదిక



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** హైదరాబాద్ లో ఈ నెల 17 న జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల కేకే కమిటీ మీటింగులో ఏ అంశాల మీద చర్చ జరగాలి ఎలాంటి ఉద్యమకారులను గుర్తించాలి. తెలంగాణ ఉద్యమకాలకు ఎలాంటి న్యాయం జర గాలి వంటి అంశాలపై నేడు 15 న ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలో శ్రీధర్ హోటల్ లో ఉద్యమ కారుల ఆకాంక్షల వేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బట్టు రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో కార్యాచరణ చర్చ కార్యక్రమం నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గుమ్మడి నర్సయ్య ప్రొఫెసర్ పిఎల్ విశ్వశరరావు విద్య కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ హైకోర్టు అడ్వాకెట్ కరుణాకర్ రెడ్డి హాజరవుతారని రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారుల హాజరు కావాలని కోరారు.

## జగిత్యాల జిల్లాలో అత్యవసర సమయం లో విద్యుత్ సరఫరాకు 'ట్రాలి మొబైల్ నియంత్రిక' ప్రారంభించిన జిల్లా సూపరెండెంట్ ఇంజనీర్ సుదర్శనం



**జగిత్యాల అక్షితబ్యూరో:** విద్యుత్ శాఖ చేపట్టిన ట్రాలీ మొబైల్ నియంత్రిక అనే విధానం ద్వారా జగిత్యాల జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలో అత్యవసర సమయంలో ఏదైనా నియంత్రిక పాడైనపుడు విద్యుత్ అంతరాయం తగ్గించడానికి ట్రాలీ నియంత్రిక విధానాన్ని ప్రారంభించారు, దీనివల్ల జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో ఏదైనా నియంత్రిక పాడైనప్పుడు అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ అంతరాయం తగ్గించడానికి అప్పటికప్పుడే ఈ మొబైల్ నియంత్రికను ఉపయోగిస్తారు వీటివల్ల మున్సిపాలిటీ పరిధిలో నిరంతర విద్యుత్ సరఫరా చేయగలుగుతామని జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ జగిత్యాల గంగారం , మెట్పల్లి డిఈ మధుసూదనం, ఎస్ఏఓ శ్రీనివాస్, ఏడీలు, ఏఈ లు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన నేపథ్యంలో కొత్తకోటలో తాత్కాలిక ట్రాఫిక్ దారి మళ్లింపు

**జూలై 15న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ట్రాఫిక్ దారి మళ్లింపు అమలు**

**వనపర్తి, ఆత్మకూరు, మహబూబ్‌నగర్ వైపు వెళ్లే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు**

**ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం దృష్ట్యా పోలీసులకు ప్రజలు సహకరించాలి**

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొత్తకోట పర్యటన సందర్భంగా ప్రజల భద్రత, ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించడం, అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడడం కోసం బుధవారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొత్తకోట పట్టణంలో తాత్కాలిక ట్రాఫిక్ దారి మళ్లింపు అమలు చేస్తున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు తమ ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకుని పోలీసు శాఖ సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు.

**ప్రత్యామ్నాయ మార్గాలు**

వనపర్తి నుండి ఆత్మకూరు వైపు వెళ్లే వాహనదారులు పెద్దగూడెం -- రాయన్‌పేట -- జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44) మీదుగా ఆత్మకూరుకు వెళ్లవలెను. ఆత్మకూరు నుండి వనపర్తి వైపు వచ్చే వాహనదారులు జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44) మీదుగా రాయన్‌పేట -- పెద్దగూడెం మార్గంలో ప్రయాణించి వనపర్తికి చేరుకోవలెను. వనపర్తి నుండి మహబూబ్‌నగర్ / హైదరాబాద్ వైపు వెళ్లే వాహనదారులు పెద్దమందడి మీదుగా జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44) చేరుకుని తమ గమ్యస్థానాలకు వెళ్లవలెను. మహబూబ్‌నగర్ నుండి వనపర్తి వైపు వచ్చే వాహనదారులు జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44) నుండి పెద్దమందడి మార్గం ద్వారా వనపర్తికి చేరుకోవలెను. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ట్రాఫిక్ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాము. తాత్కాలికంగా అమలు చేస్తున్న ట్రాఫిక్ దారి మళ్లింపును ప్రజలు అర్థం చేసుకొని సహకరించాలి. వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలు, మార్గ సూచిక బోర్డులను తప్పనిసరిగా పాటించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలి. ప్రజల సహకారంతోనే ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించడం సాధ్యమవుతుంది. ప్రతి ఒక్కరూ ఓర్పుతో వ్యవహరించి పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. ప్రజలు అనవసరంగా కొత్తకోట పట్టణంలోకి ప్రవేశించకుండా వీలైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని, ట్రాఫిక్ నియంత్రణలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో రాణించిన కాటారం 'ఆదర్శ' విద్యార్థి: కాంస్య పతకం కైవసం




**జయశంకర్ భూపాలపల్లి (కాటారం), అక్షిత ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ హైస్కూల్ విద్యార్థి నిఖిల్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించాడు. హైదరాబాద్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఈ ఘనత సాధించాడు.

**స్టాండింగ్ బ్రాడ్ జంప్‌లో తృతీయ స్థానం**

ఆదర్శ హైస్కూల్ నుండి మొత్తం ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కాగా, ఈ పోటీల్లో ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థి నిఖిల్ 'స్టాండింగ్ బ్రాడ్ జంప్' విభాగంలో రాష్ట్రస్థాయిలోనే అత్యంత ప్రతిభ కనబరిచి, తృతీయ స్థానం (కాంస్య పతకం) కైవసం చేసుకున్నట్లు పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

**పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాటల్లో:**

"మా ఆదర్శ పాఠశాలలో కేవలం చదువుకే పరిమితం కాకుండా.. క్రీడలు, ఇతర నైపుణ్యాల అభివృద్ధికి ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తాము. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే మా ధ్యేయం. ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థి రాష్ట్రస్థాయిలో పతకం సాధించడం ఈ ప్రాంతానికే ఎంతో గర్వకారణమని

ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులతో పాటు, వారికి సరైన శిక్షణ అందించి ప్రోత్సహించిన కోచ్ లక్ష్మన్ ను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు ప్రిన్సిపాల్ కృషిత తదితరులు పాల్గొని విద్యార్థి నిఖిల్‌కు, తోటి క్రీడాకారులకు మరియు కోచ్‌కు అభినందనలు తెలిపి, శాలువాలతో సత్కరించారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు మరిన్ని జాతీయ స్థాయి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

**సీపీఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్**




**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఎం చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్‌కరపత్రం విడుదల చేశారు. మంగళవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తేదీ 15 న హైదరాబాద్‌లోని ఇంద్రపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులు, నిరుద్యోగ యువత, ప్రజలకు పిలుపునిచ్చారు.

దేశంలో, రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగ హామీని కేంద్ర బిజెపి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 10 లక్షల కు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని. పోలీస్ శాఖలు ఖాళీగా ఉన్న 20వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నెలకు 5.వేల నిరుద్యోగ భృతిని ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్లను, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను అన్నిటిని తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాష, బత్తుల దాసు, తూర్పునూరు మల్లేశం, కందగట్ల ఆనంద్, కనకయ్య, చికూరు ఈదయ్య, జంగయ్య, రాములు, రాజు పాల్గొన్నారు.